వ్యవసాయ సంక్షోభంతో.. రైతు ఆత్మహత్యలు

మాజీ ప్రధాని పివి నరసింహారావు శతవ జయంతి వేడుకలను ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఢిల్లీలో తెలంగాణ భవన్‌లో ఆయనకు ప్రజాప్రతినిధులు ఘన నివాళులర్పించారు. ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ప్రతిపక్ష నేత జానారెడ్డి, ప్రభుత్వ విప్ వేద్ల రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీలు వినోద్‌కుమార్, బీబీ పాటిల్, మేక పాటి రాజమోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలాచారి తదితరులు పీవీ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. పివి నరసింహారావు దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టంచేసిన గొప్ప ఆర్థిక సంస్కరణవేత్త అని కడియం కొనియాడారు. విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ఆర్థిక రంగంలో నిలదొక్కుకునేలా చేశారని తెలిపారు. పీవీ తెలుగు ప్రజలకు గర్వకారణం అని జానారెడ్డి అన్నారు.



కీపర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఐద్వా, ప్రకాష్ నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పేదలకు ఇచ్చే రేషన్ సరుకులపై సబ్సిడీని కొనసాగించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశాయి. బుధవారం సివిల్‌సప్లైస్ భవన్ వద్ద ఈ రెండు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా సంఘాల నాయకులు హైమావతి, పంచదార, కిరోసిన్, గోధుమలపై సబ్సిడీ ఎత్తివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

రద్దు చేసిన సరుకులను వెంటనే పునరుద్ధరించాలన్నారు. కేరళ, బెంగాల్ తరహాలో 14 రకాల నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయలు కూడా చౌక దుకాణాల్లో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎస్.వరలక్ష్మి, ఎం.దుర్గాభవాని, ఎ.లక్ష్మి, ఎ.పద్మ, ఎ.సుజాత, ఎ.సుగుణ, ఎ.సుధారాణి, ఎ.సుధ, ఎ.సుశీల, ఎ.సుజాత